క్లుప్తంగా

సర్వేపై అవగాహన

కవిటి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధిశాఖల ఆధ్వర్యంలో కోరిన నమూనాలో గ్రామపంచాయితీ అభివృద్ధి సూచికల ప్రగతి నివేదికల్ని అన్ని శాఖల వారీగా పారదర్శక వివరాల్ని అందించాలని సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. ఈఓ జీ వీరభద్రస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం సర్వేపై సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు పాండవ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గుడ్డుతో ఆరోగ్యం



గుడ్ల ఆవశ్యకతను వివరిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కంచిలి: ప్రతిరోజు గుడ్డును తినడం ఆరోగ్యానికి మంచిదని బూరగాం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం సోమేశ్వరరావు అన్నారు. శుక్రవారం ప్రపంచ గుడ్డు దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మారావు, శంకరరావు, శివరాంబెహరా, నిరంజన్ ఖడంగా, నాగభూషణ్, రోజారాణి పట్నాయక్, మోహన్‌రావు పాల్గొన్నారు.

వలంటీర్లకు యూనిఫాం వితరణ



యూనిఫాం ధరించిన వలంటీర్లు

ఇచ్ఛాపురం రూరల్: రాజకీయాలకు అతీతంగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా సేవలు అందిస్తున్న గ్రామ వలంటీర్లు సమాజ సేవకులని ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు అన్నారు. కేశుపురం పంచాయతీ సర్పంచ్ గుజు ఢిల్లీరావుకు ఇటీవల వివాహం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కేశుపురం గ్రామ సచివాలయం పరిధిలో వలంటీర్లుగా సేవలు అందిస్తున్న 17 మందికి యూనిఫాం, ఐడీ కార్డులను పెళ్లి కానుకగా శుక్రవారం అందజేశారు.

ఉత్సాహంగా దసరా వేడుకలు



మహిశాసుర మర్థిని నృత్యరూపకంలో విద్యార్థినులు

ఇచ్ఛాపురం రూరల్: స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థల్లో శుక్రవారం ముందస్తు విజయదశమి వేడుకలు నిర్వహించారు. జగన్నధపురం, ఇచ్ఛాపురం పాఠశాలలో విద్యార్థులు దుర్గాదేవి, మహిశాసుర మర్దిని, రాక్షసుల వేషధారణల్లో నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకుడు, కరస్పాండెంట్ చాట్ల తులసీదాసురెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు హిందూ సంప్రదాయాలను తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ముందస్తు వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.

నిరుపేదకు ఆర్థిక సాయం



రూ.42వేలు అందిస్తున్న సమితి ప్రతినిధులు

వజ్రపుకొత్తూరు: దిబ్బవానిపేటకు చెందిన నిరుపేద యువకుడు పుక్కళ్ల శివాజీ రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో చికిత్స నిమిత్తం శుక్రవారం అదే గ్రామానికి చెందిన సీ ఫెరేరర్స్ సేవా సమితి రూ.42 వేలు సహాయం చేసి ఆదుకుంది. చికిత్సకు మరికొంత డబ్బులు అవసరమని, దాతలు స్పందించి ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు జోగారావు, రాంబాబు, సింహాచలం, కృష్ణ, షణ్ముఖరావు పాల్గొన్నారు.

16న ఆరోగ్య సురక్ష శిబిరం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని బత్తుల వీధిలో ఈ నెల 16న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ టి.నాగేంద్రకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, చైర్మన్ బి.గిరిబాబులు హాజరు కానున్నారని పేర్కొన్నారు.

కాశీబుగ్గ ఇన్‌చార్జి సీఐగా రవిప్రసాద్

కాశీబుగ్గ: కాశీబుగ్గ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాధ్యతలను సోంపేట సీఐ ఆర్.రవిప్రసాద్‌కు అప్పగిస్తూ ఎస్పీ రాధిక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వర్తించిన జి.శంకరరావుకు తిరిగి కాశీబుగ్గ రూరల్ సీఐగా బాధ్యతలు అప్పగించారు.

అబ్రహాంకు జాషువా అవార్డు

టెక్కలి: పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు కణితి అబ్రహం ప్రఖ్యాత జాషువా అవార్డు అందుకున్నారు. ఇటీవల పల్నాడు జిల్లా వినుకొండలో జాషువా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జాషువా జయంతి కార్యక్రమాల్లో భాగంగా అవార్డు అందజేశారు.



టెక్కలి: పెద్దసానలో నిర్వహించిన వైద్య శిబిరంలో వైద్యులతో మాట్లాడుతున్న సమన్వయకర్త దువ్వాడ వాణి



ఇచ్ఛాపురం రూరల్: కేశుపురంలో ఎమ్మెల్సీ నర్తు రామారావుకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న కంటి వైద్యులు నందిని



నందిగాం: కల్లాడలో మందులు పంపిణీ చేస్తున్న రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, వైద్యులు

ఆరోగ్యానికి రక్ష

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తోంది. వైద్య శిబిరానికి రోగులు స్వచ్ఛందంగా తరలి వచ్చి వైద్యపరీక్షలు చేయించుకుంటున్నారు. స్పెషలిస్టు వైద్యులు వచ్చి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేస్తున్నారు. శుక్రవారం నిర్వహించిన శిబిరాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



వజ్రపుకొత్తూరు రూరల్: గుణుపల్లిలో రోగులకు మందులు అందిస్తున్న వైద్యులు, నాయకులు



పలాస: బ్రాహ్మణతర్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం



కంచిలి: జలంత్రకోటలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో సేవల్ని పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



సంతబొమ్మాళి: చిన్నతుంగాంలో పౌష్టికాహార ప్రదర్శన



కోటబొమ్మాళి: కొత్తపేట సచివాలయంలో పోషకాహార కేంద్రాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు



సోంపేట: మామిడిపల్లి జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్



మందస: నారాయణపురంలో జరిగిన జగనన్న వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రతి గడపకూ సంక్షేమమే ధ్యేయం

- గడపగడపకు మన ప్రభుత్వంలో దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: ప్రతి గడపకూ సంక్షమమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. శుక్రవారం పెద్దబమ్మిడి సచివాలయం పరిధిలోని ఎత్తురాళ్లపాడులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో కలిగిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత సర్కారు అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమానికి తేడా వివరించారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, సర్పంచ్ గురువెల్లి కేశవరావు, సనపల కృష్ణమూర్తి, ఎంపీటీసీ వాన అప్పారావు, పూజారి సత్యం, సింగూరు వాసు, జేసీఎస్ మండల ఇన్‌చారి గెడ్డవలస నాగభూషణరావు, కన్వీనర్లు బమ్మిడి శ్రీనివాస్, రాంపాత్రుని శివారెడ్డి, ఎ.సురేష్, ఎస్.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



ఎత్తురాళ్లపాడులో గ్రామస్తులతో మాట్లాడుతున్న దువ్వాడ వాణి

ఆప్యాయంగా పలకరిస్తూ..!

ఇచ్ఛాపురం రూరల్: అక్కా...బాగున్నావా, అవ్వా, తాతా మీకేమైనా ఇబ్బందులు ఉన్నాయా అంటూ జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ గ్రామస్తులకు వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తున్నారు. శుక్రవారం అరకబద్రలో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా ఆమె స్థానిక కుమ్మరి వీధిలో పర్యటించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఓట్లు కోసం తప్పించి, తమ బాగోగులు గురించి పట్టించుకునేవారే కరువయ్యాడని, ఇప్పుడు మా కోసం పల్లెలో నిద్రించడం ఆనందంగా ఉందని గ్రామస్తులు ఆమెను ఆశీర్వదించారు.



అరకబద్రలో పల్లెనిద్ర చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

పౌరహక్కులపై అవగాహన

కాశీబుగ్గ: ప్రతిఒక్కరూ తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి మల్ల చక్రవర్తి అన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలాస మండల లీగల్ సర్వీస్ అథారిటీ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి పిండి వెంకటరావు, జాయింట్ సెక్రటరీ జి.ఎం.ఎస్.అనిల్‌రాజు, ఉపాధ్యక్షులు ఫయాద్ అహ్మద్, రవికుమార్, కోత రజినికుమార్, దేవరాజు, శ్యామ్, గణేష్, హెచ్ఎం చిన్నంనాయుడు, ఉపాధ్యాయులు అప్పారావు, లక్ష్మణరావు, జనార్దన్, రామారావు, శరత్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి మల్ల చక్రవర్తి

ఉపాధ్యాయుడికి చిత్రకళా అవార్డు

టెక్కలి రూరల్: మండలంలోని రావివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మార్పు నారాయణమూర్తికి అంతర్జాతీయ చిత్రకళా అవార్డు వచ్చినట్లు హెచ్ఎం భారతి తెలిపారు. హైదరాబాద్‌లోని కాసుల చిత్రకళ అకాడమీ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో ఈ పోటీలు జరిగినట్లు చెప్పారు. ప్రతిభ కనబరిచిన నారాయణమూర్తి సిల్వర్ అవార్డు బహూకరించారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నిర్వహించిన పరీక్ష పే కార్యక్రమంలో పాల్గొన్నందుకు ప్రశంసాపత్రం అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణమూర్తిని ఉపాధ్యాయులు శుక్రవారం సన్మానించారు.



నారాయణమూర్తిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

కోటబొమ్మాళి: ఈ నెల 17 నుంచి ప్రారంభంకానున్న కొత్తమ్మతల్లి ఉత్సవాలకు హాజరయ్యే భక్తుల ఆరోగ్యంపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రసాదరావు ఆదేశించారు. శుక్రవారం ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్‌తో కలిసి కొత్తపల్లి, తిలారు, నిమ్మాడ పీహెచ్‌సీల వైద్యులతో సమీక్ష నిర్వహించారు. 104, 108 వాహనాలతో పాటు వైద్య శిబిరం ఏర్పాటుచేయాలని, నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు పి.గోపికృష్ణ, యోగేశ్వరరావు, సురేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రసాదరావు

జేసీఎస్ కన్వీనర్‌కు పరామర్శ

కవిటి: జగనన్న సచివాలయాల మండల కన్వీనర్(జేసీఎస్) జల్లు యుగంధర్‌ను శుక్రవారం ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ పరామర్శించారు. యుగంధర్ తండ్రి జల్లు జగ్గారావు(86) అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా సాయిరాజ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఏఎంసీ మాజీ చైర్మన్ పండి దేవేంద్ర మూర్తి, సొసైటీ మాజీ అధ్యక్షుడు బెందాళం జయప్రకాష్, బదకల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



యుగంధర్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న సాయిరాజ్

సుపరిపాలనను ఆశీర్వదించండి

- గడప గడపకూ మన ప్రభుత్వంలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

ఇచ్ఛాపురం రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు మేలు చేసేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సుపరిపాలన అందిస్తున్నారని, మరోసారి ప్రజలంతా అండగా నిలవాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. శుక్రవారం అరకబద్ర గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ మాట్లాడుతూ దశాబ్దాల అరకబద్ర గ్రామ వాసుల కలను సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిజం చేస్తున్నారని, గత టీడీపీ ప్రభుత్వం వంతెన పేరుతో వంచనకు పాల్పడితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సుమారు రూ.14కోట్లతో స్థానిక బాహుదానదిపై వంతెన నిర్మిస్తున్నట్లు చెప్పారు.పనులు పూర్తయిన వెంటనే సంక్రాంతికి ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ ఎస్.శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ డి.లోకేశ్వరరావురెడ్డి, ఎంపీపీలు బోర పుష్ప, పైలా దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి, సర్పంచ్‌లు కారంగి త్రినాథ్ రెడ్డి, నర్తు ప్రసాద్, నీలాపు సారధిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు సాడి కాంచన, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, రంగాల కృష్ణారెడ్డి, ఆశి కృష్ణారెడ్డి, లోపింటి దీనబంధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అరకబద్రలో లబ్ధిదారుకు బుక్‌లెట్ అందిస్తున్న పిరియా విజయ, సాయిరాజ్

పల్లెలే ప్రగతికి పట్టుగొమ్మలు

ఇచ్ఛాపురం రూరల్: పల్లెలే ప్రగతికి పట్టుగొమ్మలను, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందని ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. శుక్రవారం కేశుపురం ఎస్సీకాలనీలో జెడ్పీ నిధులు, గడప గడపకూ మన ప్రభుత్వం నిధులు రూ.10లక్షలతో సామాజిక భవనం, రూ.4లక్షల జెడ్పీ నిధులతో ప్రయాణికుల విశ్రాంతి భవనం, సన్యాసిపుట్టుగ ఎస్సీ వీధిలో గడప గడపకూ మన ప్రభుత్వం నిధులు రూ.3లక్షలతో సామాజిక మండపాం నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో ప్రతి పల్లెను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్‌లు గుజ్జు డిల్లీరావు, నర్తు వరప్రసాద్, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సల్ల దేవరాజు, ఉప సర్పంచ్ నీలాపు గోపీ, కొప్పల హేమంత్, నీలాపు చంద్రయ్య, రాంపత్ని చిట్టిబాబు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న నర్తు రామారావు, పిరియా సాయిరాజ్

సంక్షిప్తంగా...

సంఘాలు ఏర్పాటు చేసుకోవాలి



మందస: గొర్రెలు, మేకల కాపరులు నూతన సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని గొర్రె, మేకల సంఘం నూతన చైర్మన్, అఖిల భారతీయ యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు రాపాక చిన్నారావు అన్నారు. మందస పట్టణంలోని వాసుదేవస్వామిని శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనను యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అఖిల భారతీయ యాదవ మహాసభ గౌరవ అధ్యక్షుడు దాసరి దానేష్, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు మచ్చ ధనరాజు, అఖిలభారతీయ రాష్ట్ర కార్యదర్శి సాలీన లక్ష్మీనారాయణ, సార ఢిల్లీరావు, రాపాక పురుషోత్తం, లండ పాపారావు, రాపాక వెంకీ, సిర్ల అప్పారావు, బొడ్డ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

టెక్కలి: ప్రతి పిటిషన్‌పై రూ.20 స్టాంపు అతికించాలనే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని కోరుతూ టెక్కలి బార్ అసోసియేషన్ న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరించారు. మృతి చెందిన న్యాయవాదుల పరిహారాన్ని పెంచాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద, బి.గౌరీపతి, పి.బాబురావు, పి.చంద్రుడు, ఎం.గోవింద్, పి.సాయిరాజ్, ఎస్.రమణరావు, ఎస్.రాజన్నాయుడు, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ సాగుతో దోమపోటుకు అడ్డుకట్ట

మందస: ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఇబ్బంది పెడుతున్న వరి తెగుళ్లకు ప్రకృతి వ్యవసాయంలోని సేంద్రియ పద్ధతి ఎంతో మేలని ప్రకృతి వ్యవసాయం ఎంసీఆర్పీ పాండవ కృపాసింధు, వైఎస్సార్‌సీపీ నేత, జిల్లుండ సర్పంచ్ చింతాడ శ్రీకావ్య, ఉపసర్పంచ్ తలగాన నిర్మల, సచివాలయం కన్వీనర్ డొక్కరి పాపారావు అన్నారు. జిల్లుండ పంచాయతీలో శుక్రవారం దోమపోటు నివారణకు వాడే కషాయాల తయారీని వివరించారు. కార్యక్రమంలో జిల్లుండ, బెల్లుపట్టియా వీఏఏలు దువ్వు చరణ్, సవర శేఖర్, ఐసీఆర్పీ గార కరుణ, రైతులు పీరుకట్ల దేవేంద్ర పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల వితరణ



సోంపేట: పాత్రకొండ పంచాయతీ జగతి కేసుపురంలో యువసూర్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 మంది నిరుపేదలకు శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బీసి ఖగేశ్వరరావు మాట్లాడుతూ యువత సమాజ సేవకు ముందుకు రావడం అభినందనీయమని ప్రశంసించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఎం.రాంబాబు, మండల ఆర్గనైజర్ మణికంఠ, సభ్యులు బాలు, నవీన్, చిన్న భైరి, విశ్వనాథ్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాదరక్షల వితరణ



పాదరక్షలతో విద్యార్థులు

సంతబొమ్మాళి: నౌపడ హైస్కూల్‌కు చెందిన 15 మంది అనాథ, ప్రతిభావంతులైన విద్యార్థులకు బిగ్‌హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శుక్రవారం చెప్పులు వితరణగా అందించారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ సి.వి.రాజా, డైరెక్టర్ జయకృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఎం.భానుప్రకాష్ పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్‌లో పలాస విద్యార్థినికి స్వర్ణం

కాశీబుగ్గ: రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో నివాసముంటున్న శిష్టు ప్రియమణి ప్రతిభ కనబరిచింది. కర్నూలు లో జరిగిన ఏపీ స్టేట్ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ 2023 -24లో బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా తాను చదివిన విద్యావాహిణి కళాశాలలో ప్రియమణిని ప్రిన్సిపాల్ పైల తిరుమలరావు, అధ్యాపకులు శుక్రవారం అభినందించారు.



శిష్టు ప్రియమణి